ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 19వ తేదీ నుం చి మోల్డోవా , ఉత్తర మాసిడోనియా , రొమేనియా దేశాలలో పర్యటిస్తారు.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్యానాలోని జింద్ రైల్వే స్టేషన్‌లో జింద్-సోనిపట్ మధ్య నడిచే దేశ మొట్టమొదటి హైడ్రోజన్ ఆధారిత రైలును ఈ రోజు ప్రారంభించారు.

3. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివిధ కేంద్ర పథకాల కింద లబ్దిదారులకు -3 వేల 216 కోట్ల రూపాయల రుణాలు పంపిణీ చేశారు.

4. బ్యాడ్మింటన్ లో పి.వి. సింధు ప్రతిష్టాత్మక జపాన్ ఓపెన్ 2026 సెమీఫైనల్‌కు చేరుకున్నారు.

**REV.PREZ-THREE NATION TOUR**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 19వ తేదీ నుం చి మోల్డోవా , ఉత్తర మాసిడోనియా , రొమేనియా దేశాలలో పర్యటిస్తారు. ఇందులో భాగంగా ఈ నెల 20వ తేదీన మోల్డోవా దేశాన్ని సందర్శిస్తారు. ఆ దేశ అధ్యక్షులు మైయా సాండుతో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. మోల్డోవా పార్లమెంట్ స్పీకర్ ఇగోర్ గ్రోసుతో పాటు మోల్డోవా-ఇండియా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యులతో సమావేశమవుతారు. భారత రాష్ట్రపతి మోల్డోవా దేశాన్ని సందర్శించడం చరిత్రలో ఇదే మొదటిసారి. తమ తదుపరి పర్యటనలో భాగంగా ఈ నెల 21 నుండి రాష్ట్రపతి

ఉత్తర మాసిడోనియాలో పర్యటిస్తారు. భారత రాష్ట్రపతి  ఆ దేశాన్ని సందర్శించడం కూడా ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఆ దేశ అధ్యక్షులు గోర్డానాతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అలాగే ప్రధానమంత్రి హ్రిస్టిజన్ ని, అసెంబ్లీ స్పీకర్‌ను కలుసుకుంటారు. అనంతరం అక్కడి అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగిస్తారు. భారత్-ఉత్తర మాసిడోనియా వ్యాపార సదస్సులో కూడా రాష్ట్రపతి పాల్గొంటారు. పర్యటన చివరి దశలో భాగంగా ఈ నెల 23 నుండి రాష్ట్రపతి రొమేనియా దేశంలో పర్యటిస్తారు. రెండు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో రొమేనియా అధ్యక్షుడు నికుసర్ డాన్ , తాత్కాలిక ప్రధానమంత్రి ఇలీ బొలోజన్, ప్రభ్రుతులను కలుసుకుంటారు. అనంతరం భారత్-రొమేనియా వ్యాపార సదస్సును ఉద్దేశించి ప్రసంగిం చి ప్రవాస భారతీయులతో సంభాషిస్తారు. రాష్ట్రపతి ముర్ము జరిపే ఈ మూడు దేశాల పర్యటన ఆయా దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చే స్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

## REV DAY PM - HYDROGEN TRAIN

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్యానాలోని జింద్ రైల్వే స్టేషన్‌లో జింద్-సోనిపట్ మధ్య నడిచే దేశ మొట్టమొదటి హైడ్రోజన్ ఆధారిత రైలును ఈ రోజు ప్రారంభించారు. రైల్వే రంగంలో స్వచ్ఛమైన, స్థిరమైన రవాణా విధానాన్ని అవలంబించడంలో ఈ మొదటి హైడ్రోజన్ రైలు ప్రారంభం ఒక ముఖ్యమైన అడుగు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి హర్యానాలో 12 వేల 470 కోట్ల రూపాయలకు పైగా విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులను దేశానికి అంకితం చేయడంతో పాటు పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా 157 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-అమృత్‌సర్-కత్రా ఎక్స్‌ప్రెస్‌వేను కూడా ఆయన జాతికి అంకితం చేశారు. ఈ ఎక్స్ ప్రెస్‌వే అందుబాటులోకి రావడం వల్ల ఢిల్లీ నుం చి కత్రా మధ్య ప్రయాణ సమయం దాదాపు 14 గంటల నుండి ఆరు గంటలకు తగ్గుతుంది. అలాగే ఢిల్లీ-అమృత్‌సర్ ప్రయాణ సమయం ఎనిమిది గంటల నుంచి నాలుగు గంటలకు తగ్గుతుంది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ..

బైట్: మోదీ

భారతదేశపు ఈ హైడ్రోజన్ రైలు 3,200 హార్స్ పవర్ సామర్థ్యాన్ని కలిగి ఉండటమే కాకుండా ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన , పొడవైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా నిలుస్తుందని ప్రధానమంత్రి కొనియాడారు.

NSD

**Ashwini Vaishnaw**

మొట్టమొదటి హైడ్రోజన్ ఆధారిత రైలును ప్రారంభిం చిన సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ , భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ ఆధారిత రైలు ప్రారంభం దేశ సాంకేతిక పురోగతిలో ఒక చారిత్రాత్మక విజయమని కొనియాడారు. హర్యానాలో పెట్టుబడులను గురించి ప్రస్తావిస్తూ.. గతంలో రాష్ట్రానికి కేటాయించిన రైల్వే బడ్జెట్ 315 కోట్ల రూపాయల నుం చి ప్రస్తుతం సుమారు 3వేల 500 కోట్ల రూపాయలకు గణనీయంగా పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 18 వేల కోట్ల రూపాయల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు.

బైట్: అశ్విని వైష్ణవ్

NSD

SITHARAMAN-AP

ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ , సీఎం చంద్రబాబు నాయుడు కలిసి వివిధ కేంద్ర

పథకాల కింద 1,03,246 మంది లబ్ధిదారులకు 3,216 కోట్ల రూపాయల రుణాలు పంపిణీ చేశారు. ఇందులో వ్యవసాయ రంగానికి రూ. 2,363 కోట్లు , సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (MSME) రూ.325 కోట్లు, గృహ, విద్యా, వాహన, సౌరశక్తి రుణాల కోసం రూ.624 కోట్లు కేటాయించారు. ప్రతి గ్రామానికి, అర్హులైన ప్రతి పౌరుడికి బ్యాంకింగ్ సేవలను చేర్చడమే ప్రధాని మోదీ విజన్ అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గత యూపీఏ ప్రభుత్వం నాటి నిరర్థక ఆస్తుల (NPA) సమస్యను పరిష్కరించి బ్యాంకింగ్ రంగాన్ని బలోపేతం చేశామన్నారు. చిన్న రైతులు , చేతివృత్తుల వారు , వీధి వ్యాపారులను వడ్డీ వ్యాపారుల దోపిడీ నుండి రక్షించడానికి పూచీకత్తు లేని రుణాలను అందిస్తున్నట్లు చెప్పారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధనలో ఈ ఆర్థిక సహాయం తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

NSD

**EPFO-VISHWAS 2026**

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ - జరిమానాలు , నష్టపరిహారాల వివాదాల పరిష్కారం కోసం 'విశ్వాస్ 2026' పథకాన్ని ప్రారంభించింది. ఇది యజమానులకు ఒకేసారి వివాదాలను పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తుంది. నోటిఫికేషన్ వచ్చిన తేదీ నుండి ఆరు నెలల పాటు ఈ పథకం అందుబాటులో ఉంటుంది. దీని ద్వారా 14 జూన్ 2024 కంటే ముందు జరిగిన డిఫాల్ట్‌లపై జరిమానాలను గణనీయంగా తగ్గించారు. సవరించిన నిబంధనల ప్రకారం రెండు నెలల వరకు ఆలస్యానికి నెలకు 0.25 శాతం, 2 నుంచి 4 నెలల వరకు 0.50శాతం, నాలుగు నెలలు దాటితే నెలకు 1 శాతం చొప్పున జరిమానా లెక్కిస్తారు. ఈ ప్రక్రియ పూర్తిగా డిజిటల్, పారదర్శకంగా సాగుతుంది. యజమానులు డిజిటల్ సంతకం లేదా ఈ-సైన్ ద్వారా ఈపీఎఫ్ఓ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. యజమానులకు సహాయం చేయడానికి , దరఖాస్తులను వేగంగా పరిశీలించడానికి క్షేత్ర స్థాయి కార్యాలయాలలో ప్రత్యేక 'విశ్వాస్ సెల్స్' ఏర్పాటు చేశారు.

NSD

**REV. SINDHU-JAPAN OPEN**

బ్యాడ్మింటన్ విభాగంలో రెండుసార్లు ఒలింపిక్ పతకం సాధించిన పి.వి. సింధు ప్రతిష్టాత్మక జపాన్ ఓపెన్ 2026 సెమీఫైనల్‌కు చేరుకున్నారు. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభానికి ముందే జపాన్ మాజీ ప్రపంచ ఛాంపియన్ నోజోమి ఒకుహారా టోర్నీ నుంచి వైదొలగడంతో సింధు సెమీఫైనల్లోకి ప్రవేశించింది. ప్రపంచ 10వ ర్యాంకర్ అయిన పి.వి. సింధు రేపు టోక్యో మెట్రోపాలిటన్ జిమ్నాసియంలో జరిగే సెమీఫైనల్ పోరులో చైనాకు చెందిన ప్రపంచ 4వ ర్యాంకర్ చెన్ యుఫెయ్‌తో తలపడ తారు. మలేషియా ఓపెన్, ఆస్ట్రేలియా ఓపెన్ తర్వాత పి.వి. సింధుకు ఈ ఏడాది ఇది మూడవ BWF వరల్డ్ టూర్ సెమీఫైనల్ కావడం విశేషం.

NSD

**IMD-WEATHER**

ఈరోజు అరుణాచల్ ప్రదేశ్ , అసోం, మేఘాలయ, ఒడిశాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. బీహార్ , ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు ఉత్తరప్రదేశ్ , జార్ఖండ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఉత్తరాఖండ్, విదర్భ, పశ్చిమ బెంగాల్ , సిక్కింలలో సాధారణం నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంద ని పేర్కొంది . పశ్చిమ బెంగాల్ , జమ్మూ కాశ్మీర్ , లడఖ్, ముజఫరాబాద్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

NSD

**BHUVNESH** **DP-I**
**17.07.2026**

**REV.PREZ-THREE NATION TOUR**